RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

www.aksharavedam.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 259 పేజీలు - 08 వెల - 02/- శనివారం 09 ఆగస్టు 2025



## భారీ వర్షాలతో నగరంలో ఇక్కట్లు

**అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం**

**పొంగి ప్రవహిస్తున్న మూసీ నది**

**ఈదులవాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు**




అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్ 8: హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలా వుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం మిగతా2లో...

## 'దౌత్య సంబంధాలను పటిష్టం చేసుకుందాం'..

**పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ**

**ఉక్రెయిన్ యుద్ద పరిస్థితిపై చర్చించట్లు ప్రకటన**



అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 08: ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు- ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

## మాటల్లేవు.. మాట్లాడుకోవడాలు లేవు

**భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు**



అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 08: భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చిపోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ మిగతా2లో...



## 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు

**ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు**

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు**

అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్ 8: బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇష్టపికే ఈ విషయం మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్‌లో వేల కోట్ల వల

**వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్**

**ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి**

**భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు**

**అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది**

**ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే**

**సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు**

**సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్**

**సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్**



అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్టు 08:సిట్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వట్లేదని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సిట్ అధికారుల మీద తనకు నమ్మకం లేదని అన్నారు. ఫోన్ ట్యాఫింగ్ కేసులో సిట్ విచారణకు బండి సంజయ్ హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ పై తన వద్ద ఉన్న ఆధారాలను సిట్ విచారణలో సమర్పించారు. మార్గమధ్యలో ఖైరతాబాద్ హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్లు, విచారణ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలు మిగతా2లో...

## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం



- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

అక్షర వేదం/బెంగళూరు,ఆగస్టు 08: ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు మిగతా2లో...

## ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

**చమురు కంపనీలకు**
**30 వేల కోట్ల**
**సబ్సిడీ చెల్లింపు**
**కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం**



అక్షర వేదం/న్యూఢిల్లీ,ఆగస్టు 08:ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకు (ఓఎంసీలు) కు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగేనష్టాలను భర్తీ చేయడానికి మిగతా2లో.



## సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

**ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

అక్షర వేదం/విశాఖపట్నం, ఆగస్టు 08: సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో మిగతా2లో.

## కెటిఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు



2లో

# మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

(మొదటి పేజీ తరువాయి)

ఆడుతున్నాయని, ఎన్ని ఆధారాలు ఉన్నప్పటికీ మాజీ సిఎం కెసిఆర్ కుటుంబంలో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకు అప్పగిస్తే మొత్తం బయటపెడతామని సూచించారు. విచారణకు రావాలని గత నెల తనకు సిట్ నోటీసులు ఇచ్చిందని, పార్లమెంటు సమావేశాల దృష్ట్యా విచారణకు రాలేకపోతు న్నట్లు చెప్పానని అన్నారు. ఇవాళ సిట్ విచారణకు హాజరై అడిగిన వివరాలు ఇచ్చానని, తన వద్ద ఉన్న రికార్డులు, ఆధారాలు సిట్ కు అందజేశానని తెలియజేశారు. కేంద్రమంత్రిగా, బాధ్యత గల పౌరుడిగా ఆధారాలు సమర్పించానని, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ను మొదట బయటపెట్టిందే తాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కు మొదటి బాధితుడిని తానే అని అన్నారు. తన కుటుంబ సభ్యులందరిపై ఫోన్లపై నిఘా పెట్టారని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు– ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు–ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు– పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటువంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# కెటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు

**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్ 8:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ–ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు– లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

# సైబర్ సెక్యూరిటీ రాజధానిగా హైదరాబాద్




**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్ 8:** దేశంలో సైబర్ సెక్యూరిటీకి రాజధానిగా హైదరాబాద్ ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో శుక్రవారం జోహో కార్పొరేషన్‌కు చెందిన మ్యానేజ్ ఇంజిన్ నిర్వహించిన షీల్ ఎన్ఎక్స్ జీ 2025 – సీఐఓ కనెక్ట్ సిరీస్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ దేశంలోనే మొట్టమొదటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. నెలకు 1,200 కుపైగా కేసులు పరిష్కరిస్తోంది. అత్యధిక శిక్ష విధింపు రేటు నమోదు చేసిన ఈ బ్యూరోను జిల్లాల స్థాయికి విస్తరిస్తున్నామని, స్టార్టప్‌లకు, గ్రామీణ ప్రాంత యువతకు సైబర్ మద్దతు అందించేందుకు చర్యలు చేపట్టాయని అన్నారు. జోహో సంస్థ తీసుకుంటున్న గ్రామీణ అభివృద్ధి మార్గాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు.పట్టణ–గ్రామీణ మధ్య సాంకేతిక అంతరాన్ని తగ్గించాలన్న దిశగా ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. డిజిటల్ పరిణామాల దృష్ట్యా డిజిటల్ ఇండియా యాక్ట్, డిపిడిపి యాక్ట్ అమలు కీలకమని పేర్కొన్నారు. ఎథికల్ హ్యాకింగ్ ఫెలోషిప్, సైబర్ హైజీన్ విద్య, ఏఐ ఆధారిత శిక్షణలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. నమ్మకం, బాధ్యత, భాగస్వామ్యం –ఇవే భవిష్యత్ సైబర్ సెక్యూరిటీకి పునాది కావాలని మంత్రి పేర్కొన్నారు. సైబర్ ముప్పులు, భద్రతలపై దేశవ్యాప్తంగా ఉన్న సీఐఎస్ఓలు, నిపుణులు, విధాన నిర్ణేతలు ఈ వేదికలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది, సైబర్ నిపుణుడు డా. పావన్ దుగ్గల్, ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యోగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏఐ ఆధారిత ముప్పు గుర్తింపు, జీరో ట్రస్ట్ ఆర్కిటెక్చర్, సప్లై చైన్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు– ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ–చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు– దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు– నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025–26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంజెవై) వినియోగదారులకు రూ. 12 వేల సబ్సీడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం.మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది.అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటువంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు.అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హెూస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు ఇన్స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ డిపాజిట్ ను కవర్ చేస్తుంది.ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు.అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్ లకు 14.2 కిలోల సిలెండన్ ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ.300 కు పెంచారు.ఉజ్వల యోజన లబ్దిదారులలో ఎల్ పిజి సగటు తలసరి వినియోగం (పిసిసి) క్రమంగా పెరిగింది. 2019–20లో మూడు రీఫిళ్లనుంచి 2022.23లో సగటు వినియోగం 3.68 కి పెరిగింది. 2024–25లో సుమారు 4.47 రీఫిల్ లకు చేరింది. ఇది వంటగ్యాస్ వినియోగంలో మహిళలు చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

# భారీ వర్షాలతో నగరంలో ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి)

కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు– చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయ పడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్ 8:** ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు– చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సులతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు– ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ– సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు– ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

అక్షర వేదం
ప్రతి అక్షరం ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక



# పోచమ్మ తల్లి పునఃప్రతిష్టా మహోత్సవం

**- పర్వతాపూర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పర్వతాపూర్,ఆగస్టు 08:** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని పర్వతాపూర్ ప్రాంతంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ పునఃప్రతిష్టా మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్న ఈ పునఃప్రతిష్టా మహోత్సవాలు, ప్రముఖ వేదపండితులు నరేష్ శర్మ నేతృత్వంలోని వేదపండితుల బృందం ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య,కొనసాగాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు మరియు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# జెజ్జాల గ్రామం గోదావరి నదిలో స్వయంబుగా వెలసిన గంగా దేవి సమేత శ్రీ రాజ రాజేశ్వర స్వామి



**అక్షర వేదం/జైపూర్ ఆగస్టు 8:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని జెజ్జాల గ్రామం గోదావరి నదిలో స్వయంబుగా వెలసిన గంగా దేవి సమేత శ్రీ రాజ రాజేశ్వర స్వామి.గ్రామ ప్రజలు అందరూ ఏకమై ఒగ్గు వారి డోలు,జగ్గుల మ్రైతలు,పిల్లనగ్రోవి నాధాల మద్య లింగ రూపాన్ని వెలికితీసి గంగా జలం, పంచామ్రుతాలతో అభిషేకం చేసి పూలు,పండ్లు స్వామి వారికి నైవేద్యం పెట్టి శివ నామ స్మరణతో స్వామి వారిని ప్రతీష్టించుకోవడం జరిగింది. ఓం నమః శివాయ.

# యువకుడు ఆత్మహత్య... తల్లి చేష్టలే కారణం



**అక్షర వేదం/వెన్నెల ఆగస్టు 8:** మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గంగారాం గ్రామానికి చెందిన దుర్కి అనిల్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన తల్లి రాజేశ్వరి అదే గ్రామానికి చెందిన మూడపల్లి తిరుపతి అనే వ్యక్తితో వివాహేతర సంబందం పెట్టుకుందని.. ఈ విషయం తెలిసిన దగ్గరి బంధువులు ప్రశ్నించడంతో మనోవేదనకు గురైన అనిల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన సోదరి అనిత కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అనిల్‌ను వెంటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అనిల్ మృతి చెందాడు.

# "త్రిధ కిచెన్" ప్రారంభోత్సవం

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**






**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: చెంగిచెర్ల,ఆగస్టు 08:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన "త్రిధ కిచెన్" ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి , పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మీసాల కృష్ణ, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు."త్రిధ కిచెన్" ప్రారంభం స్థానికులకు నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారం అందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ ...డబల్ మోసం

**● బాధితుల నుంచి లక్షల్లో వసూల్**

**● నాగరాజు ఇంటిముందు బాధితుల ఆందోళన**






**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి:ఆగస్టు 08** అమాయక ప్రజలను మోసం చేస్తున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పీర్జాది గూడలో నివసించే వెలిశెట్టి నాగరాజు డబుల్ బెడ్రూం కాంట్రా క్టర్ను అని, పొలిటికల్ లీడర్లు తెలుసని నమ్మబ లికి ప్రతాపసింగారం డబుల్ బెడ్రూమ్లలో ఇండ్లు ఇప్పిస్తానని 2 ఏళ్ల క్రితం ఒక్కొక్కరి నుండి రూ.లక్ష చొ ప్పున సుమారు 30 మంది దగ్గర వసూలు చేశాడు. అప్పటి నుండి నాగరాజు బాధితులకు మాయమా టలు చెబుతూ అప్పుడు, ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తూ వస్తున్నాడు. దీంతో మోసపోయామని గ్ర హించిన బాధితులు తమ డబ్బు తిరిగి ఇవ్వ మని కోరడంతో నాగరాజు బాధితులకు కనిపించకుండా తిరుగుతున్నాడు. శుక్రవారం నాడు బాధితులు నాగరాజు ఇంటివద్ద ఆందోళన చేశారు.

# అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

**● అరిథ్మియా, హార్ట్ ఫెయిల్యూర్ కేర్ కోసం మొట్ట మొదటి ప్రత్యేక కేంద్రం**




**హైదరాబాద్, ఆగస్టు 08 (అక్షర వేదం) :** హృదయ సంబంధిత అరిత్మియాలు, అడ్వాన్స్‌డ్ హార్ట్ ఫెయిల్యూర్ సమస్యల గుర్తింపు, చికిత్స కోసం బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ లో 'అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్'ను శుక్రవారం ప్రారంభించారు. కార్డియాక్ ఎలక్ట్రో ఫిజియాలజీ క్లినికల్ డైరెక్టర్ ప్రఖ్యాత డా.రామకృష్ణ ఎస్వీకే ఈ క్లినిక్‌కు నాయకత్వం వహించనున్నారు. ప్రముఖ వైద్యుల సమక్షంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, డాక్టర్ రామకృష్ణ ఎస్వీకే లతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక క్లినిక్ హైదరాబాద్‌లో గుండె సంరక్షణలో ఒక పెద్ద పురోగతి అన్నారు. ఇది ఏట్రియల్ ఫైబ్రిలేషన్, బ్రాడీకార్డియా, టాచీకార్డియా వంటి లయ సమస్యలతో బాధ పడుతున్నవారికి, అలాగే ఆకస్మిక గుండె మరణం ప్రమాదం ఉన్న రోగులకు ప్రయోజనం చేకూర్చడానికి రూపొందించ బడిందన్నారు. ముఖ్యంగా గుండెపోటు, గుండె వైఫల్యం, వాల్వ్ లోపాలు, జన్యుపరమైన అరిథ్మియా సిండ్రోమ్‌ల చరిత్ర ఉన్న రోగులకోసమే ఈ క్లినిక్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# బాషెట్టి హరీష్‌ను సన్మానించిన మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 8:** ఇటీవల జరిగిన జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జే ఐజే యు జగిత్యాల జిల్లా ఏన్నికల్లో కా ర్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎ న్నికైనసందర్భంగామెట్ పల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బాసెట్టి హరీష్ నుఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ మా సంఘ సభ్యు డు జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏక గ్రీవంగా ఎన్నికవ్వడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందనీ అన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మ ధ్య వారిదిలా ఉంటూ ప్రజల స మస్యలను ప్రభుత్వ దృష్టికి అధి కారుల దృష్టికి తీసుకుపోయి ప్రజ లకు న్యాయం జరిగేలా చూడాలి అని అన్నారు.బాశెట్టి హరీష్ ముం దు ముందు కూడా ఇంకా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని శు భాకాంక్షలు తెలియజేశారు కార్య క్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎల్మీ రవికుమా ర్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారా యణ, సంయుక్త కార్యదర్శి కొత్త న వీన్ ,వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్య క్షుడు కోట కిరణ్ కుమార్, పిప్పరి చక్రధర్,పాంపట్టిఅమర్నాథ్, జొన్న శ్రీనివాస్,ఎలగందుల సంతోష్ సం ఘ సభ్యులు పాల్గొన్నారు

# శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైనది వరలక్ష్మి వ్రతం





**అక్షర వేదం/జైపూర్ మంచిర్యాల జిల్లా ఆగస్టు 8:** శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు శ్రావణ శుక్రవారం. జైపూర్ లో అన్ని గ్రామాలలో ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కి మూల విగ్రహమునకు ఫల పంచామృతాలతో అభిషేకం చేసి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే కుంకుమార్చన అనంతరం హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుండి మహిళలచే సామూహిక కుంకుమార్చన అలాగే సామూహిక లలిత సహస్రనామ పారాయణము గంటలకు భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వరలక్ష్మి కి శుక్రవారం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు భక్తులు, త్రిమూర్తులు వాయినాలు ఇచ్చి అమ్మవారికి నైవేద్యంతో వరలక్ష్మీ వ్రతం ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి దయ ఉంటే అన్ని అన్నీ ఉన్నట్లే అని తెలిపారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిని పూజించుకోవడం అనాదిగా వస్తుందని తెలిపారు.

# మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా...

**● తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం జాయింట్ సెక్రెటరీ బల్లెపు చంద్రశేఖర్ పటేల్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి:ఆగస్టు 08:** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని..తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సంయుక్త కార్యదర్శిగా నూతనంగా నియమించబడ్డ బల్లెపు చంద్రశేఖర్ పటేల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బల్లెపు చంద్రశేఖర్ పటేల్ కు గురువారం మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బల్లేపు చంద్రశేఖర్ మాట్లాడుతూ. మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగవలసిన అవసరం ఇంకా ఎంతో ఉంది అని, మున్నూరు కాపుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ , మున్నూరు కాపు సంఘానికి,మున్నూరు కాపు కులస్తులకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని,తనను రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్నందుకు అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం పటేల్ కు బల్లెపు చంద్రశేఖర్ పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి మున్నూరు కాపు సంఘం సభ్యులంతా తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకమైన బల్లెపు చంద్రశేఖర్ పటేల్ కు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్యాన్సర్ బాధిత మహిళకు మానవత్వం చాటిన సీనియర్ జర్నలిస్టులు

**● మతీన్, ముబీన్, కిరాణం హమీద్**



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 8:** రహీంపుర బాబ్రీ చౌక్ ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద మహిళ క్యా న్సర్ మహమ్మారితో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చులకు అండగా ని లుస్తూ, మానవత్వాన్ని చాటారు ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు మం చి మనసున్న వ్యక్తులు ఈ మహి ళకు సహాయంగా రహీంపురా బాబ్రీ చౌక్ కు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ అబ్దుల్ ముబీ న్, సమద్ కిరాణం యజమాని అ బ్దుల్ హమీద్ కలిసి రూ.15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ మొత్తం ఆమె కు టుంబ సభ్యుడైన మహమ్మద్ బషీ ర్‌కు స్వయంగా అందజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప ట్టణ ప్రజలు ప్రాంత వాసులు ఈ మానవతా చర్యను గణంగా అభి నందించారు. సమాజంలో ఇలాంటి ఆదర్శాలు ఎంతో మందికి స్ఫూర్తి నిస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంలో పలువురు పట్టణవా సులు మాట్లాడుతూ ఇలాంటి బా ధలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మనం చేయు సహాయం, మన కు టుంబానికి, పిల్లలకు దేవుని ఆశీ ర్వాదంగా మారుతుంది అని. వా రు చెప్పక ముందే వారి బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం చే స్తే బాగుంటుందని ఇదే మానవతా ధర్మం అని పట్టణ వాసులు తెలు పుతున్నారు.ఈ కార్యక్రమంలో మ హమ్మద్ ముజాహిద్, అహ్మద్ అ బ్దుల్ హఫీజ్, అఫ్సర్, మహమ్మద్ హసీబ్, మొహమ్మద్ ఖిజార్ ము న్ఫియాత్, మహమ్మద్ మజ్, మ హమ్మద్ జునేద్, ఖురేషి పాషా త దితరులు పాల్గొన్నారు.

# గద్దర్ వర్ధంతికి సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జి.వి.సూర్య కిరణ్**

**హైదరాబాద్, ఆగస్ట్ 08 (అక్షర వేదం) :** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి నిర్వహణకు తోడ్పాటు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ లకు గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జి.వి.సూర్య కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గద్దర్ ఫౌండేషన్ పిలుపుమేరకు కవితలు, పాటలు పంపిన కవులు రచయితలకు, సభలో స్వచ్ఛందంగా పాల్గొన్న గద్దర్ అభిమానులు, ఆత్మీయులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజికవేత్తలు, ప్రజా ప్రతినిధులు, అదేవిధంగా రాష్ట్రంలో అనేకచోట్ల గద్దర్ ద్వితీయ వర్ధంతి సంస్మరణ సమావేశాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## యాదవ హక్కులు సాధించుకుని యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుందాం

● యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్య క్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 8:** జగిత్యాల జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో యాదవ జన దామాషా ప్రకారం న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కులు సాధించుకుని యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుందామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అ ధ్యక్షుడుగనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. జగిత్యాల జిల్లా వెముల వాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో జరిగిన యాదవ సంఘ సమావేశంలో మండల,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డు బాలు యాదవ్, జెల్ల వేణు యాదవ్,అరికంటి సాగర్ యాదవ్,బర్ల మధు యాదవ్ , లతో కలిసి పాల్గొని సభ్యత్వ న మోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యా దవులకు దక్కాల్సిన హక్కుల సా ధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం తాండ్రియాల గ్రా మ యాదవ సంఘ సభ్యులు మొ త్తం “101 మంది” సభ్యత్వం తీసు కోగ వారికి ఇంచార్జిలతో కలిసి స భ్యత్వ రసీదులందించిన జిల్లా అ ధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ కథలాపూర్ మండల కార్యవర్గ స భ్యుడిగా గా జంగ రంజిత్ యాదవ్ ని నియమించారు. ఈ కార్యక్రమం లో తాండ్రియాల గ్రామ యాదవ సంఘ సభ్యులు,పెద్ద మనుషులు బైకాని మధు, మంచాల మహేష్, ముక్కెర గంగ మల్లయ్య, అసరి శంకర్, వంగ తిరుపతి, వంగ రాజ మల్లయ్య, రాజలింగం, శకుంతల మల్లేష్, దేశవేణి గంగ మల్లయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ వార్ -2 కటౌట్ లాంచి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 08:** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్ వి సి సినిమా కాంప్లెక్స్ లో జూనియర్ ఎన్టీఆర్ వార్ 2 భారీ కటౌట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు చిరు ముదిరాజ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు స్వాగతం పలికారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా భారీ కటౌట్ లాంచి చేయడం జరిగింది .ఎమ్మెల్యే మాట్లాడుతూ....జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరికీ హార్థిక శుభాకాంక్షలు .....గద్వాల పట్టణంలో ఇంత భారీ ఎత్తున జూనియర్ ఎన్టీఆర్ కటౌట్ వాట్ టు సినిమాకు ఫోటోలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సినిమా వంద రోజుల పాటు ప్రజలలో ఆదరణ పొందాలని ఆ భగవంతునికి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ కౌన్సిలర్స్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సభ్యులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదంటున్న పోలీసులు

● మంథని ఎస్ఐ డి.రమేష్



**అక్షర వేదం/మంథని,ఆగస్టు8:** మంథని మండలం కన్నాల గ్రామ శివారు లో ఆగస్టు 7 గురువారం రోజున రాత్రి 9 గం”కు మల్లయ్య ఇటుక బట్టిలో గోదావరి నది నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా తరలించి అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను జెసిబి సహాయంతో రెండు టిప్పర్లలో ఇసుకను లోడ్ చేసి జగిత్యాల కు అక్రమంగా తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఆ రెండు టిప్పర్లు TS 22TA 1826,TS 02 UC 2724,జెసిబిని ఇసుక డంపును సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది.నిందితుల వివరాలు:వాసం సతీష్ పాసిగం గ్రామం,వెల్గటూర్ మండలం,జగిత్యాల జిల్లా.ముష్కి రాజ్ కుమార్ తండ్రి సతీష్ లక్కారం ప్రస్తుతం సెంటినరీ కాలనీ నివాసి.ఎర్రం సంతోష్ తండ్రీ చంద్రయ్య వయసు 33,కులం తెనుగు, గ్రామం మైదంబండ ముత్తారం మండలం.తనుగుల మహేష్ తండ్రి తిరుపతి,వయసు 34, కులం పెరిక,గ్రామం రాయపట్నం,ధర్మపురి మండలం,జగిత్యాల జిల్లా.తన్నీరు మల్లికార్జున్ తండ్రి రాములు,వయసు 35,కులం వడ్డెర నివాసం ఉంటున్నది జగిత్యాల.పొట్ల రాజశేఖర్ తండ్రి రామ్ చందర్,వయసు 32,కులం ఎస్సీ మాదిగ,గ్రామం లద్నాపూర్,రామగిరి మండలం.పోయిల భాస్కర్ తండ్రి శంకర్, వయసు28,కులం ఈఎస్సీ మాదిగ,గ్రామం కన్నాల మంథని మండలం.పిక్కల మల్లయ్య ఇటుక బట్టి ఓనర్ అని పోలీసు సిబ్బంది తెలిపినారు.మంథని మండలంలోని ప్రజలు ఎవరైనా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నిలువ చేసిన,తరలించిన వారిపైన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని మంథని ఎస్సై దేగల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు..




## త్వరలో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుంది...

● డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్





**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 08:** త్వరలోనే మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు తాళం చెవి ని అందజేసి గృహప్రవేశం నిర్వహిస్తాం..ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి సమీపంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగ్ రావు పరిశీలించడం జరిగినది.ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి ఏ మూలిక సదుపాయాలు కరెంటు నీటి సదుపాయాలు సంబంధించిన వాటిని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ..ఎన్నో ఏళ్లగా నుండి ఎదురుచూస్తున్న పేద ప్రజలు సొంతింటి కల త్వరలోనే నెరవేరబోతుంది. ఈ నెలాఖరులో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు గారిచే గత లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను డిప్పు ద్వారా లబ్ధి పొందిన అర్హులైన లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు ఎలాంటి ఏర్పాటుచేసి త్వరలోనే వారు గృహప్రవేశం చేసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు సహకారంతో కొన్ని మౌలిక సదుపాయాలను కరెంటు, తాగునీటి సౌకర్యము అలాంటి ఇబ్బంది లేకుండా అన్ని హంగులతో సరికొత్త డబల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అన్ని మౌలిక సదుపాయాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు త్వరలో నే అన్ని రంగాల ప్రభుత్వ అధికారులకు త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు. త్వరలోనే మంత్రి చేతుల మీదుగా డిప్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు గృహప్రవేశం చేసే విధంగా అన్ని సౌకర్యాలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసి అర్హులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ , జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారులు, మాజీ కౌన్సిలర్ మురళి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెంలో చిరుత పులి సంచారం

● ఇవీ ఖచ్చితంగా చిరుత పులి జాడలే నిర్ధారిస్తున్న అటవీశాఖ అధికారులు

● భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు






**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 08:** రెండు రోజుల(గురువారం, శుక్రవారం) వ్యవధిలో గుర్తు తెలియని జంతువు దాడిలో ఆవు దూడ, కోడెదూడ మృతి చెందడంతో గ్రామస్తులలో ఆందోళన మొదలైంది. మొదట గుర్తు తెలియని జంతువు హైనా అయిండొచ్చని అందరు అనుమానాలు వ్యక్తం చేశారు. శుక్రవారం మరో మారు గుర్తు తెలియని జంతువు దాడి లో కోడె దూడ మృతి చెందడంతో అటవీశాఖ అధికారులు శుక్రవారం కొత్తపాలెంకు చేరుకున్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కొన్ని చోట్ల జాడలు కనపడటంతో చిరుతవే అని ఫారెస్ట్ అధికారులు, గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## జనాల మధ్య గ్యాస్ ఫైర్..!

● భయంతో పరుగులు పెట్టిన జనం ● మామూళ్ల మత్తులో అధికారులు..



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు8:** వ్యాపార కూడళ్లలో గ్యాస్ రీ ఫిల్లింగ్ దందా.. గ్యాస్ స్టౌవ్ రిపేరుల పేరుతో ప్రమాదకర వ్యాపారం. అనుకోకుండా ఘోర ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు..? కనీసం మంటలు చల్లార్చే పరికరాలు కూడా లేకపోవడం, అధికారుల తనిఖీలు లేకపోవడం, బహిరంగంగా వ్యాపారం సాగుతున్నా.. ఉన్నతాధి, కారులు పట్టించుకోకపోవడంపై ప్రశ్నిస్తున్న నగర ప్రజానీకం. గోదావరిఖని నడిబొడ్డున ఒక గ్యాస్ సిలిండర్లు రిపేర్ చేసే షాపులో నుండి మంటలు వ్యాపించిన సిలిండర్ ను నిర్వాహకులు నడిరోడ్డుపై విసిరారు. పార్కింగ్ చేసే బైక్ సమీపంలో పడటంతో రోడ్డుపై ఇరువైపులా వెళ్లే ప్రజలు, వాహనదారులు వందలాదిగా జనం గుమిగూడి తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమీప దుకాణదారులు స్పందించి మంటలు అర్పారు. అసలే రేపు రాఖీ పౌర్ణమి, నేడు శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున వ్యాపార కేంద్రానికి తరలివచ్చారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపిల్చుకున్నారు. కాగా స్థానిక పోలీసులు, సివిల్ సప్లై అధికారులు జనావాసాల మధ్య ఇలాంటి పెట్రోలియం ఉత్పత్తులు, గ్యాస్ రిఫిల్లింగ్ షాపులు నిర్వహించడం పట్ల చర్యలు తీసుకోవడం లేదని, గతంలో కూడా ఈ షాపులపై సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి షాపులు సీజ్ చేశారని, ప్రస్తుతం యధావిధిగా వ్యాపారం చేసుకోవడం పట్ల అధికారులు మామూళ్లకు అలవాటు పడి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అధిక శబ్దంతో తిరుగుతున్న టూ వీలర్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 8:** మెట్ పల్లి పట్టణ ప్రాంతంలో కొత్త బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ మ ధ్యలో టూ వీలర్ వెహికల్ సైలె న్సర్ లేకుండా అధిక శబ్దంతో తి రుగుతున్న మైనర్ బాలుడునీ మ రియు వెహికల్ ని స్వాధీనం స్వా ధీనం చేసుకొని విచారణ చేసి మో టార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి అప్పగించడం జరిగింది.మెట్ పల్లి పట్టణ ప్రాంతంలో మైనర్ బాలురుకు వె హికల్ ఇచ్చిన తల్లి దండ్రుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడు ను ఇంకా పట్టణ ప్రాంతంలో ఉన్న సైలెన్సర్ లేని వెహికిల్ కనిపించిన సమాచారం ఇచ్చినచో వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోబ డును అని సిఐ అనిల్ కుమార్ తెలిపారు

## వరలక్ష్మి వ్రతంతో పాటుగా ఘనంగా రాఖీ పండుగ



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 08:** గద్వాల్ శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతంతో పాటుగా రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య విద్య సంస్థల శ్రీ భాస్కర్ రెడ్డి అకాడమిక్ కో-ఆర్డినేటర్ శివరాం రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరత్నం డీన్ శ్రీనివాస్ రెడ్డిఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. భాస్కర్ రెడ్డి ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ ప్రాముఖ్యత, వరలక్ష్మి వ్రతం ప్రాముఖ్యత గురించి వివరించారు..విద్యార్థిని విద్యార్థులు రాఖీలు ఒకరికొకరు కట్టుకొని నీవు నాకు రక్షా నేను నీకు రక్షాఇద్దరం కలిసి దేశానికి రక్షా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీలని పారిశుధ్య పనులకు సూచన






**అక్షర వేదం/జైపూర్ ఆగస్టు 8:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు , కిష్టాపూర్, పౌనూర్, శివ్వారం గ్రామపంచాయతీలని ఆప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సందర్శించి రికార్డులను పారిశుధ్య పనులను నర్సరీ, సిగ్రీగేషన్ షెడ్, క్రీడా ప్రాంగణంలో, స్మశానవటికలను పరిశీలించడం జరిగింది.నర్సరీ లో షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలనీ, హోమిస్టడ్ ప్లాంటేషనరికార్డు మైంటైన్ చేయాలనీ, సిగ్రీగేషన్ షెడ్ లో కంపోస్ట్ ప్రిపేర్ చేయాలనీ గ్రామంలో నీటి నిల్వ లేకుండా చూడాలని, క్రమం తప్పకుండా ఓ హెచ్ స్ ర్ ట్యాంక్ లు శుభ్రపరచాలని రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని, గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ శుభ్రపరచాలని, రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని పీస్ లు ప్రశాంత్,భాస్కర్, ప్రవీణ్ ల ను ఆదేశించడం జరిగింది.

# 10న రాజకీయ చైతన్య వేదిక శిక్షణ శిబిరం

**● నాచారం ఎక్స్ రోడ్ లక్ష్మీ కన్వెన్షన్ హాల్‌లో... ● మేదరి కులస్తులు హాజరై విజయవంతం చేయాలి ● తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీనివాస్**

హైదరాబాద్, ఆగస్ట్ 08 (అక్షర వేదం) : తెలంగాణ మేదర మహేంద్ర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ ఆదివారం తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాజకీయ చైతన్య వేదిక శిక్షణ శిబిరం హైదరాబాద్ నాచారం ఎక్స్ రోడ్డులో పంజాబ్ నేషనల్ బ్యాంకు పక్కన గల లక్ష్మీ కన్వెన్షన్ హాల్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జ్యువెలరీ గల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని జిల్లాల అధ్యక్షులు, రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలలో ఉన్న రాజకీయ చైతన్య వేదిక కమిటీ సభ్యులు, జిల్లాలలో వివిధ రాజకీయ పార్టీల్లో పనిచేస్తున్న మేదరీ బంధువులు, సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ 5 మంది తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధి కోసం సంఘంపై పూర్తి అవగాహనతో పని చేయడం కోసం శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సరైన సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మీరు మేదరి మహేంద్ర కులంలో జన్మించారా?ఏదైనా రాజకీయ పార్టీలో




చురుకైన కార్యకర్తగా పని చేస్తున్నారా?మీరు గతంలో ఏదైనా ప్రజా ప్రతినిధులుగా పనిచేశారా?రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలి అని అనుకుంటున్నారా?ఏదైనా సామాజిక సంస్థల




లో చురుకుగా పని చేస్తున్నారా?అయితే ఇది మీకోసమేఒక రోజు శిక్షణ కార్యక్రమం10.08.2025 రోజున హైదరాబాద్ లోని నాచారంఎక్స్ రోడ్ దగ్గర లక్ష్మీ కన్వెన్షన్ హాల్ పంజాబ్ నేషనల్ బ్యాంకు పక్కన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పకరండి. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

# ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించొద్దు, డిమాండ్కు అనుగుణంగా నిలువలు ఉన్నాయి

**● ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ● విద్యార్థిని, విద్యార్థుల యొక్క మేదస్సును వెలికి తీయాలి**

అక్షర వేదం/గంగారం:-ఆగష్టు 8.గంగారం మండలంలోనీ ఫర్టిలైజర్ షాప్, కేజీబీవీ, ఎంపీడీవో కార్యాలయాలల శుక్రవారం ఇన్చార్జి కలెక్టర్ గంగారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో అకస్మికంగా తనిఖీ చేశారు డిమాండ్కు అనుగుణంగా ఉన్న నిలువలను పరిశీలించారు, స్టాక్ వివరాలను, ఆన్లైన్ తదితర వివరాలను డీలర్లు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుత సీజన్కు అనుగుణంగా జిల్లాలో తగినన్ని ఎరువులు విత్తనాలు ఉన్నాయని కొంతమంది కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, రైతులతో స్వయంగా మాట్లాడుతూ వారికి కావలసిన సమాచారాన్ని అందించారు రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లాలో ముందస్తుగా ఎరువులు విత్తనాలు యూరియా డిఏపి తదితర ఫర్టిలైజర్స్ లో వ్యవసాయ శాఖ సిద్ధంగా



ఉంచుకోవడం జరిగిందని తెలిపారు, కల్తీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన, ప్రభుత్వం సూచించిన ప్రకారం సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది క్రమం తప్పకుండా సంబంధిత అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు, విద్యార్థినీ విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచే విధంగా వారి మేధస్సును వెలికి తీయాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం కల్పించినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసులు ఏఐ ద్వారా విద్యా బోధనలను కొనసాగించాలని ఆయన సూచించారు, ప్రభుత్వం కల్పించిన బైక్ మెలో ప్రకారం పక్కాగా నాణ్యత ప్రమాణాలతో బ్రేక్ఫాస్ట్ మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని ఆదేశించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ సానిటేషన్ నిర్వహించాలని, మరుగుదొడ్లను తరగతి గదులను డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు,ప్రత్యేక అధికారులు వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు, వసతి గృహంలోని డైనింగ్ హాల్ క్లాస్ రూమ్ టాయిలెట్స్ స్టోర్ గది పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ సంబంధిత పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలకు అందించే సేవలలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, గంగారం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ గా ఎంపిక అయినందున ఉత్తమ ఫలితాలు అందుకోవడం జరిగిందని అందుకు అనుగుణంగా మండల స్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అజ్మీర్ శ్రీనివాస రావు ,ఎంపీడీవో మునవర్ బిగ్, తదితరులు ఉన్నారు.

# అల్ల కల్లోలానికి గురవుతున్న మేదరి కులం...

**● కులాన్ని కులవృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది ● తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జొర్రీగల శ్రీనివాస్**

హైదరాబాద్, ఆగస్ట్ 08 (అక్షర వేదం) : తెలంగాణ రాష్ట్రంలో కింది వర్గాలలో మేదరి సామాజిక వర్గం అల్లకల్లోలానికి గురి అవుతుందని తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షుడు శుక్రవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాధికారం, పాలన, సంక్షేమం ఒకే వైపు కేంద్రీకృతం అయ్యే కాలంలో ఒక జాతి అణిచివేతకు, నిర్లక్ష్యానికి గురయినపుడు మేధావులు చైతన్య శీలురు రంగ ప్రవేశం చేయాలన్నారు. మేదరి సామాజిక వర్గానికి చెందిన వారి సమస్యలు వింటే విషాద సముద్రాలు వెక్కి వెక్కి ఏడుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. అద్భుతమైన హస్త కళా నైపుణ్యంతో ఒక నాడు సమాజంతో పెన




వేసుకుపోయిన వెదురుతో తయారు చేసిన చాటలు, గంపలు, జల్లెండ్లు, విసనకర్రలు ఊయలలు, భారతీయ సాంస్కృతిక సంపదలో భాగం అయ్యాయని, నాగరికతకు మొదటి మెట్టుగా వెదురు ఉత్పత్తులను చూపిస్తారని గుర్తు చేశారు. ఇన్ని సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా అడవిలో సహజంగా పెరుగుతున్న వెదురును మాకు ఉచితంగా ఇస్తే మా బ్రతుకు మేము బ్రతుకుతాం అంటున్న మేదరుల గురించి ప్రభుత్వం నజర్ వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కులస్తులు వాడుతున్న పెట్రోల్, నిత్యవసర వస్తువులు, బట్టలు చివరకు తాగే బీడీలపై కూడా జిఎస్ టిలు ఇతర పన్నులు వసూలు చేసే పాలకులు వీరిని పట్టించుకొని వెదురు వృత్తిపై ఆధార పడి జీవిస్తున్న వారి జీవితాలను పట్టాల పైకి ఎక్కించలేరా? ప్రజల గురించి అనేక ఉద్యమాలు చేసే వారు వారి ఎజెండాలోకి ఇకనైనా వెదురు వృత్తి పై ఆధారపడి జీవించే మెదరులకు స్థానం కల్పిస్తారా? మామూలు మనుషుల గురించి, నిత్యం దోపిడీకి గురయ్యే ఇలాంటి చిన్న కులాల మనుషుల గురించి మాట్లాడడం నామోషీగా భావించవద్ద న్నారు. ఈ వ్యవస్థకు నిత్యం బలి అయ్యే వారి గౌరవం, గుర్తింపు అస్తిత్వం కాపాడటమే సోదర పౌర ధర్మం అని అన్నారు.

# అద్దె కార్ల మోసాలకు పాల్పడిన నిందితుడు అరెస్టు

**4 కార్లు స్వాధీనం, సెల్ ఫోన్ సీజ్**

అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు8: గోదావరిఖని ఎల్బీనగర్ కి చెందిన బోడ తిరుపతి అదే కాలనీకి చెందిన మారుపెల్లి ప్రణయ్ భాస్కర్ డ్రైవర్ అనే వ్యక్తి తన కారు, ఇంకా కొంతమంది మంది కార్లు కూడా కుదువ పెట్టి తిరిగి ఇవ్వడం లేదని కావున నా కారు నాకు ఇప్పించి నాకు తగు న్యాయం చేయగలరని ప్రణయ్ భాస్కర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా ఫిర్యాదు ఆధారంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితున్ని పట్టుకొని విచారించి నిందితుడు ఎవరి ఎవరి వద్ద కార్లు కుదవ పెట్టాడో వారి వద్ద నుండి నాలుగు కార్లు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తరలించి నిందితున్ని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం




జరుగుతుందని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ వివరాలు వెల్లడించారు. నిందితుడు ప్రణయ్ భాస్కర్ కారు డ్రైవర్ గా పని చేస్తూ వచ్చిన డబ్బులు జల్సాలకు, చెడు అలవాట్లకు సరిపోక స్నేహితుల వద్ద డబ్బులు చేబదులు తీసుకోని అవి వారు అడగగా తను కిరాయికి తీసుకొని వచ్చిన కార్లు, తెలిసిన వారి వద్ద నుండి కార్లను కిరాయికి నడిపిస్తాను నెల నెల కిరాయి ఇస్తా అని చెప్పి నమ్మించి కొన్ని రోజులు కిరాయి ఇవ్వడం తరువాత కొద్ది రోజులకు జల్సాలకు అలవాటు పడిన ప్రణయ భాస్కర్ తను తెలిసిన వారి వద్ద కార్లు తనఖా పెట్టిన వారి దగ్గర ఒక్కొక్కరి దగ్గర నుండి సుమారు రెండు నుండి మూడు లక్షల వరకు తీసుకొని జల్సాలు చేస్తూ కార్ల యజమానులకి డబ్బులు ఇవ్వకుండా ఫోన్లో స్పందించకుండా హైదరాబాదులో తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ విధంగా సుమారు 10,00 000 లక్షల రూపాయల వరకు కార్లు కుదవ పెట్టి డబ్బులు తీసుకోవడం జరిగిందని ఏసిపి రమేష్ తెలిపారు. నిందితున్ని పట్టుకొని కార్లు స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్స్ రమేష్, సదానందం, కానిస్టేబుల్ మధుకర్, రమేష్ లను ఏసీపీ అభినందించారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు

**- ఎస్ఎఫ్ఐ గర్ల్స్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో ,ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకరన్‌కు రాఖీ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకులు**



అక్షర వేదం/మహబూబాబాద్ :- ఆగష్టు 8: జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థినిలు వినతి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మన్నూరు నిక్షిప్త జిల్లా నాయకులు శృతి ,జాస్మిన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గందాఇరి జ్యోతి బసి, పట్టణ అధ్యక్ష కార్యదర్శి బాష్పాక పవన్ గుండ్ల రాకేష్ జిల్లా నాయకులు మహేష్ వినోద్ యాకన్న తదితరులు పాల్గొన్నారు

# శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం



అక్షర వేదం/మరిపెడ:- ఆగష్టు 8: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న.మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మంజులమ్మ దంపతులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మన హిందూ సంప్రదాయంలో చిన్నప్పటినుండి ఎంతో భక్తితో, అంకితభావంతో మహిళలందరూ జరుపుకునే ఒక పవిత్రమైన పండుగ వరలక్ష్మి వ్రతం. సిరుల లక్ష్మీదేవిని ఆరాధిస్తూ, కుటుంబానికి శాంతి, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలను ఆశిస్తూ జరిగే ఈ వ్రతం ప్రతి స్త్రీ జీవితంలో ఓ గొప్ప అనుభూతిగా నిలుస్తుంది.ఈ శుభదినాన, మీ అందరిలోనూ సిరులు, సంపదలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు విరజిల్లాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము

# బల్దియాలో ఇద్దరు ఉద్యోగులపై వేటు

**- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: జె అరుణశ్రీ**



అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు8: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ లను జిల్లా కలెక్టర్ , స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్ లో సకాలంలో డేటా అప్ డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం, టియుఎఫ్ ఐడిసి తదితర పథకాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించడంలో అలసత్వం కారణంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ హనుమంత రావు నాయక్ సేవలను సరెండర్ చేస్తూ ఆయన స్థానంలో మరొక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను నియమించవల్సిందిగా పబ్లిక్ హెల్త్ , మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ - ఇన్ - చీఫ్‌ను కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవల్సిన పారిశుధ్య పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంతో పాటు తనకు కేటాయించిన డివిజన్‌లలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందినందుకు సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్‌ను సరెండర్ చేస్తూ తన స్థానంలో మరొక సానిటరీ ఇన్స్పెక్టర్‌ను నియమించాలని సి ,డిఎంఎను కోరినట్లు ఆమె తెలిపారు.

# టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులుగా బానోతు లక్ష్మణ్ నాయక్

**• నికాసైనా జర్నలిస్ట్ గిరిజన జర్నలిస్ట్లు**

**• జర్నలిస్టుల ఆధ్వర్యంలో టిడబ్ల్యూజేఏ జిల్లా ద్వితీయ మహాసభ ఘనంగా విజయవంతం చేసిన మహబూబాబాద్ గిరిజన, వివిధ సంఘాల ప్రముఖులు**




అక్షర వేదం/మహబూబాబాద్ :-ఆగష్టు 8: మహబూబాబాద్ జిల్లా కేంద్రం పత్తిపాక (ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్) సునీల్ నాయక్ ప్రాంగణం, సాయిబాబా గుడి దగ్గర జరిగిన టిడబ్ల్యూజేఏ ద్వితీయ జిల్లా మహాసభకు విచ్చేసిన ముఖ్య అతిథులకు, ప్రముఖులకు, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర కమిటీ బాధ్యులకు, మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు, గిరిజన జర్నలిస్టులకు స్వాగతం పలికిన టిడబ్ల్యూజేఏ నిర్వహణ కమిటీ బాద్యులు. ఈ టిడబ్ల్యూజేఏ జిల్లా కమిటీ నందు గిరిజన సామాజిక వర్గానికి చెందిన 36 తెగలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ద్వితీయ మహాసభ కి ముఖ్య అతిథులుగా ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, డిఎంహెచ్ఓ భూక్యా రవి రాథోడ్, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న, రెడ్ క్రాస్ సొసైటీ, ఐ.ఎమ్.ఏ జిల్లా అధ్యక్షులు బానోత్ నెహ్రూ రాథోడ్, ప్రధాన కార్యదర్శి రాష్ట్ర నాయకులు భగవాన్ నాయక్, బుర్కా యాదగిరి, రాష్ట్ర కోశాధికారి భీముడు నాయక్, శ్రీకుమార్, ఐజెయూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, ఐజెయూ 143 జిల్లా అధ్యక్షులు గుట్టయ్య, టీఎస్ జె.యూ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర నాయకులు మహేందర్, సుదర్శన్, నరసింహన్,మహబూబాబాద్ జిల్లా గిరిజన మరియు మహబూబాబాద్ జిల్లా జర్నలిస్ట్ లు. తమ అమూల్యమైన మీడియా సంస్థల ద్వారా విస్తృత ప్రచారం కల్పించిన గిరిజన జర్నలిస్టుల గొంతుకను బలోపేతం చేసిన జర్నలిస్ట్ మిత్రులకు ధన్యవాదములు తెలిపిన టిడబ్ల్యూజేఏ జిల్లా కమిటీ సభ్యులు.మహబూబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల రెండో మహాసభను జయప్రదం చేసిన మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల రిపోర్టర్లు అందరూ ఏకతాటిపై వచ్చి ఎలాంటి సంఘటనలకు లోను కాకుండా అందరూ తరలి వచ్చిన అదే విధంగా జిల్లా, నియోజకవర్గ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులు అందరూ వచ్చి జయప్రదం చేసిన టిడబ్ల్యూజేఏ మహబూబాబాద్ జిల్లా ఆహ్వాన కమిటీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) మహబూబాబాద్ జిల్లా మహాసభలకు టీ షర్ట్ లను బహుకరించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఏ మహాసభను ఉద్దేశించి ప్రముఖులు మాట్లాడుతూ ఇక ఏ భయమూ వద్దు! మీ చుట్టూ జరుగుతున్న అవినీతిని, అక్రమాలను బయటికి తీయండి. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. మీ కలం ఒక కత్తిలాగా, మీ గళం ఒక శంఖంలాగా అవినీతి డొంకను కదిలించాలి. మనం భయపడాల్సిన అవసరం లేదు, ఎందుకంటే మన పోరాటం ధర్మం కోసం. ఈ మహాసభ మనందరికీ ఒక భద్రతా కవచంలాగా ఉంటుంది. అదేవిధంగా ద్వితీయ మహాసభల ప్రారంభం సూచికగా పాల్గొన టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, మహబూబాబాద్ టిడబ్ల్యూజేఏ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి యాదగిరి, గుగులోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో టీ -షర్ట్ లను ఆవిష్కరించిన టిడబ్ల్యూజేఏ నిర్వహణ కమిటీ బాధ్యులు మోహన్ నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్ నాయక్, విజయ కుమారి జీ.సి.డి.ఓ, డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి శాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి కుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్, వివేక్ వ్యక్తిగత సహాయకుడు శివ వర్మ, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అంగోత్ చందూలాల్ నాయక్, ట్రైబల్ జర్నలిస్ట్ లు శ్రీను, మోహన్ నాయక్, ఎల్హెచ్పిఎస్ నాయకులు హరి నాయక్, ఎల్హెచ్పిఎస్ సోమోజి నాయక్, మంజుల కేజీబీవీ, బీజేపీ కొత్తగూడె నాయకులు నవీన్ నాయక్, జిల్లా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీను విమర్శించే స్థాయి మాలోత్ కవితది కాదు

**- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఫైర్....**

అక్షర వేదం/మహబూబాబాద్ :-ఆగష్టు 8: గురువారం మాజీ ఎంపీ మాలోత్ కవిత రాహుల్ గాంధీ, బీసీ రిజర్వేషన్ పై చేసిన విమర్శలను తిప్పి కొట్టిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్. ఈరోజు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ...ప్రెస్ నోట్ పాయింట్స్...రాహుల్ గాంధీ నీ విమర్శించే స్థాయి మాలోత్ కవితకు లేదు అని ఫైర్...బీసీ రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీ, కవిత వైఖరి ఏంటో స్పష్టం చేయాలి...బీసీల మీద వల్లమాలిన ప్రేమ చూపిస్తున్న మీరు, మీ 10 సంవత్సరాల పాలనలో 35 శాతం ఉన్నటువంటి రిజర్వేషన్లను 23 శాతానికి ఎందుకు తగ్గించారు..మేము చిత్తశుద్ధితో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చి ఆ మాటకు కట్టుబడి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేశాం, దానికి సహకరించాల్సింది పోయి మా మీద విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం...బీసీ రిజర్వేషన్ పైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుకూలంగా ఉంది కాబట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎంపీలు మరియు ఇతర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లును పాస్ చేయించాలని మా నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంట్ లో ధర్నా చేస్తున్నాం...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాహుల్ గాంధీ రాలేదు అని వారిపై ఇష్టం వచ్చినట్టు కవిత మాట్లాడడం సరైన పద్ధతి కాదు...జార?ండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ మరణించగా వారీ




అంతక్రియలకు హాజరై రాహుల్ గాంధీ రాలేకపోయాడు, దీన్ని కవిత రాజకీయం చేయడం బాధాకరం...రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు...కవిత నీకు చిత్తశుద్ధి ఉంటే మీ బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, బీసీలపై ప్రేమ ఉంటే కులగణన చేస్తానన్న ప్రధాని మోడీను ప్రశ్నించు...కవిత గతం ఏంటో తెలుసుకోవాలి...రాహుల్ గాంధీ కుటుంబం వారి నానమ్మ,తండ్రి నాటి నుండి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దేశం కోసం పనిచేస్తున్నారు. ఆ కాంగ్రెస్ పార్టీ పుణ్యమా మీ నాన్న రెడ్యానాయక్ సర్పంచ్, ఎంపీపీ, ఐదుసార్లు ఎమ్మెల్యే ఒకసారి మంత్రి, నువ్వు ఎమ్మెల్యే అయినావు అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యం, కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీ రాజకీయ జీవితమే లేదు...కవిత వారి తండ్రి రెడ్యానాయక్ స్వార్థం కోసం వారి ఆస్తులను కాపాడుకొనికి బిఆర్ఎస్ పార్టీలో చేరారు...కవిత నువ్వు మీ తండ్రి కాంగ్రెస్ పార్టీ లో టికెట్ కోసం ప్రయత్నించారనే విషయం మర్చిపోకు...ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ పై మీ బిఆర్ఎస్ పార్టీ స్పష్టత ఇవ్వాలి,మల్లొకసారి కవిత ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు...

# నింషాంబిక దేవాలయంలో శ్రావణ శుక్రవారం విశేష పూజలు

**• బంగారు వస్త్రంతో అమ్మవారి అలంకరణ**



అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: బోడుప్పల్, ఆగస్టు 08: బోడుప్పల్ నింషాంబిక దేవాలయంలో శ్రావణ శుక్రవారం విశేష పూజలు నిర్వహించి బంగారు వస్త్రంతో అమ్మవారిని అలంకరించామని ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా ప్రతి శుక్రవారం అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని,ఇది మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా విశేష పూజలు నిర్వహించామని తెలిపారు. వచ్చే శుక్రవారం 56 రకాల స్వీట్ తో మహా నైవేద్య కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. 17 వ తేదీ లక్ష గాజుల పూజా కార్యక్రమం ఉంటుంది. చివరి శుక్రవారం 60 సంవత్సరాల ముత్తైదులకు సుమంగళి పూజ,సాయంత్రం మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులతో అష్ట ఐశ్వర్యాలు కలగాలని కోరారు. ప్రతి శుక్రవారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ సుమారు 2000 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మాతా నిమిషాంబిక అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.

# ఇల్లు కాలిపోయిన బీద కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



అక్షర వేదం/భూపాలపల్లి, ఆగస్టు 08 : మండల కేంద్రంలోని నాగారం గ్రామంలో పేద కుటుంబానికి చెందిన బెల్లంకొండ రమేష్ అతని భార్య కూలి పని చేసుకుంటూ ముగ్గురు పిల్లల్ని పోషించుకుంటున్నారు. ప్రమాద శాత్తు కరెంట్ షార్ట్ సర్కిట్ తో వారు నివసించే గుడిసె, గుడిసెలోని సామాగ్రి వారి బట్టలు నిత్యావసర సరుకులు కాలిపోయినాయి. కూలి పనికి పోయి పోగేసుకున్న డబ్బులు పిల్లల సర్టిఫికెట్లు, మొత్తం కాలిపోయి రోడ్డున పడాల్సి వచ్చింది విషయం తెలియగానే వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి వారికీ నిత్యవసర సరుకులు, పిల్లలకు బట్టలు, 25 కిలోల బియ్యం బస్తా అలాగే 2000, వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబాల జగదీష్, మిడిదొడ్ల రఘు, రాకేష్, అంబాల శ్రీకాంత్, బెల్లంకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: రామగుండం తహసిల్దార్



అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు8: రామగుండం మండల పరిధిలో గోదావరి నది నుండి ఇసుక తవ్వకము అక్రమ రవాణా సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ శ్రీపాద ఈశ్వర్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రామగుండం మండల పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా గోదావరినదిలో ఇసుక తవ్వకాలు, సరఫరా, ఇసుక డంపులు ఏర్పాటు చేయడం నిషేధించడం అయినదని ప్రజలు ట్రాక్టర్ యజమానులు సహకరించాలని శుక్రవారం తహసిల్దార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రామగుండం మండల పరిధిలో పోలీస్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తాహసిల్దార్ ఆదేశించారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు రైతులకు సబ్సిడీలో కలవు"

**- "మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్**



అక్షర వేదం/మరిపెడ:- ఆగష్టు 8. దీనిలో మరిపెడ మండలానికి 26 పవర్ స్ప్రేయర్ (పెట్రోల్ పంపు )11 ట్రాక్టర్ రోతోవేటర్ మొదటి విడతగా మండలానికి కేటాంచడం జరిగింది. సబ్సిడీ వివరాలు సన్న, చిన్న కారు మరియు St, SC, & జనరల్ మహిళా, రైతులకు 50% సబ్సిడీ ఇతర పెద్ద రైతులకు 40%సబ్సిడీ వర్తించును కావలసినవారు మీ వ్యవసాయా విస్తీరణ అధికారి (AEO) వద్ద అప్లికేషన్ చేసుకో గలరు రైతు డాకుమెంట్స్అప్లికేషన్ ఫార్మ్, ఫొటోస్-పాసుపోర్టు సైజు 1.పట్టా పాసుబుక్ xerox 2.ఆధార్ కార్డు xerox 3.బ్యాంకు అకౌంట్ xerox 4.రోటోవేటర్ కి ట్రాక్టర్ RC xerox తో వ్యవసాయ విస్తీరణ అధికారి కి సంప్రదించండి ఇట్లు మీ వ్యవసాయ అధికారి మరిపెడ మండలం

# ఐటీఐ కళాశాలల్లో 28 వరకు స్పాట్ ప్రవేశాలు

అక్షర వేదం/మహబూబాబాద్:- ఆగష్టు 8: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలు, కొత్తగా ఏర్పడిన అడ్వాన్స్ టెక్నా లజీ సెంటర్ (ఏటీసీ)ల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు ఈనెల 28 వరకు స్పాట్ ప్ర వేశాలు కల్పిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాబు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు స్పాట్ లో ప్రవేశం పొందేందుకు ఆన్లైన్ https://iti.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు నేరుగా ఐ.టి.ఐ లకు ఈనెల 28 వరకు ప్రతీ రోజు ఉదయం 9గంటల నుంచి 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. 1 ఆగస్టు, 2025 వరకు విద్యా ర్థులకు 14 సంవత్సరాలు నిండి ఉండాల న్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు సంబంధిత అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. సీట్ల భర్తీ ప్రక్రియ మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించబడునని తెలిపారు. మొదటి, రెండో దపాలలో దరఖాస్తు చేసుకొని ప్రవేశం పొందని అభ్యర్థులందరు నేరుగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశానికి హాజరుకావచ్చన్నారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న, వారందరూ వెరిఫికేషన్ అయిన కాకున్నా కూడా అడ్మిషన్ కు అర్హులని అన్నారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరా లకు సెల్ నెంబర్ : 7731971811, 9491192795 ను సంప్ర దించాలన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 08: శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు వచ్చే అతిథులు కుర్చోవడానికి వీలుగా కుర్చీలు, బారికేడింగ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పాఠశాలల విద్యార్థులచే దేశ భక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖల వారిగా స్టాల్స్ ఏర్పాటు చేయుటకు డిఆర్డీఓ కు ఈ నెల 11వ తేదీ వరకు జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు.

# జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో అధికారుల తనిఖీ



అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 08: ఆహార పదార్థాల నాణ్యత, మెనూ అమలు పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేపట్టిన "ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్" కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తుంన్నారు. భోజన పదార్థాల నాణ్యత, రుచి, మెనూ ప్రకారం వంటవిధానం, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థుల నుండి భోజనంపై అభిప్రాయాలు సేకరించి, తక్షణ సవరణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు , అక్షర వేదం న్యూస్ ప్రతినిధి గౌని యాదగిరి తరుపున రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు".



**అక్షర వేదం/మరిపెడ:-** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అక్షర వేదం న్యూస్ రిపోర్టర్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి,దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తరుపున హృదయపూర్వక రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు.2024 లో సంవత్సరం లో వికలాంగుల కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి ఐ.ఎ.స్ అధికారిని శ్రీమతి శైలజా గారితో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసే సందర్భం లోనిది. అధికారిని శ్రీమతి శైలజా గారు వారి ఆప్యాయతలు గౌరవం అభిమానం ఒక్క సొంత సోదురుడు గా గౌరవించే గుణం వ్యక్తుత్వం వారిది. ఈ సందర్భంగా గౌని యాదగిరి మాట్లాడుతూ సహూదరులు మరియు సోదరి మణులు జరుపుకునే ఒక్క అద్భుతమైన పండుగ రాఖీ పౌర్ణమి.అమ్మ తర్వాత అమ్మ మన అక్కా మన చెల్లి.అలాంటి ప్రేమ ఆప్యాయతలు బంధాలు పంచుకునే మన అక్కా చెల్లెళ్ళు.ఇంత అద్భుతమైన సమాజం లో జీవిస్తున్నాం అంటే మనలని కన్నా మన తల్లి దయవల్ల.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానీకానికి నేను తెలియజేసే మంచి విషయం రాష్ట్రం లో ఉన్న ప్రతి స్త్రీ ఒక్క దేవతా, దేవతను అభిమానించు గౌరవించు ఆదరించు కష్టం వస్తే ఎదరు నిలిచి సహాయపడు.

## బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కాకుండా చట్టసభల్లోనూ వర్తింపజేయాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికర్ కిషన్ జి



**అక్షర వేదం/మంథని,ఆగస్టు8:** తెలంగాణలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లోనే కాకుండా,చట్టసభల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంథని డివిజన్ మీడియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికర్ కిషన్ జి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇప్పటికీ బిజెపి ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉండడం శోచనీయమని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ కు,రాష్ట్రపతికి పంపించిన తీర్మానంపై స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు.తెలంగాణ కు చెందిన ప్రజాప్రతినిధులు,బీసీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం,రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం యావత్తు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టుగానే భావించాలన్నారు.శాసనసభ ఏకగ్రీవ తీర్మానంలో పాలుపంచుకున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఢిల్లీలో చేసిన ధర్నాకు రాకపోగా అవహేళనగా మాట్లాడడం వారి చిత్తశుద్ధికి వదిలేయాలన్నారు.మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న బిఆర్ఎస్ నాయకులు మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మీ నాయకత్వం మీద ఒత్తిడి తెచ్చి,ఢిల్లీ లో పోరాటానికి సిద్ధం కావాలన్నారు.బిజెపి ముస్లింలను బీసీల్లో చేర్చినట్టు కుంటి సాకులు చెబుతున్న బిజెపి నాయకులు గుజరాత్, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో ముస్లింలు ఉన్న బీసీలను గుర్తించి రిజర్వేషన్లు కల్పించలేదా అని ప్రశ్నించారు. బిజెపి ద్వందనితిని ఖండించి బిసి రిజర్వేషన్లు 42 శాతం కోసం పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకమై పోరాడేందుకు సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు..

## ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**జంగోని గూడ పృద్వి కాలనీలో హనుమాన్ దేవాలయం మొదటి వార్షికోత్సవం**

**హాజరై ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



**అక్షర వేదం/నందిగామ, ఆగస్టు 08:** ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీ పరిధిలోని జంగోనిగూడెం పృథ్వి కాలనీలో కాలనీవాసులు ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్సీని కాలనీవాసులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. భక్తి భావం వలన ప్రజల మధ్య సన్నిహితం పెరుగుతుందని, ఈర్ష,ద్వేషం,అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని తద్వారా గ్రామస్తులందరి మధ్యాహ్నం మంచి సంబంధాలు ఏర్పడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వంకాయల నారాయణ రెడ్డి, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి,విక్రమ్ శర్మ,తుమ్మల జగన్,తుమ్మల నర్సింలు,యువ నాయకుడు శివ చారి,ఆంజనేయులు, సుధాకర్,యాదయ్య,నరేష్, పరమేష్,వెంకట్ రెడ్డి,సాగర్, అనిల్,చందు, శ్రీను,కారే శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి దేవాలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



**అక్షర వేదం/మంథని,ఆగస్టు8:** మంథని పట్టణంలోని ఎంతో మహిమాన్వితం కలిగిన మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఉదయం మూడు గంటలకు అమ్మవారి మూల విగ్రహమునకు ఫల పంచామృతాలతో అభిషేకం చేయించే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీచక్రమునకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, సహస్రనామ త్రిషది నామ ఖడ్గనామ,కుంకుమార్చన హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9:30 గం"కు మహిళలచే సామూహిక కుంకుమార్చన అలాగే సాయంత్రం 5 గంటలకు సామూహిక లలిత సహస్రనామ పారాయణము రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.తొమ్మిది గంటలకు పూజా కార్యక్రమం నిర్వహించి తలయింపు సేవతో వరలక్ష్మి శుక్రవారం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం 5 గంటల నుండి భక్తుల సందడి మొదలవుతుంది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి రావడంతో ఆలయంలో పండుగ వాతావరణ శోభ నెలకొంది. మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ముందు ఉన్న పోచమ్మ తల్లి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు..

## మండలంలో నూతన రేట్ల పట్టిక అమల్లోకి...

- షాపులు బంద్ చేసిన నాయి బ్రాహ్మణులు



**అక్షర వేదం/కమాన్ పూర్, ఆగస్టు 08:** నాయి బ్రాహ్మణుల జీవనోపాధి రక్షణను దృష్టిలో ఉంచుకొని కమాన్ పూర్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఉన్న మంగళ షాపులన్నీ ఈరోజు బంద్ చేయబడ్డాయి. తిరిగి రేపటి నుండి నూతన రేట్ల పట్టికను అమల్లోకి తీసుకురానున్నట్టు మండల సేవా సంఘం అధ్యక్షుడు మంథని రఘు తెలిపారు.తరాలు మారినా కూడా కనీస జీవనోపాధి లేని పరిస్థితుల్లో ఉన్న నాయి బ్రాహ్మణుల బాధలను దృష్టిలో ఉంచుకొని ఈ రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెరిగిన ధరలు, సామాన్య ఖర్చులతో జీవితాన్ని గడపడం కష్టంగా మారిందని, అందువల్ల ప్రజలు ఈ రేట్లను అర్థవంతంగా స్వీకరించాలని కోరారు.ఈ సందర్భంగా కొత్తగా రూపొందించిన రేట్ల పట్టికను మండల అధ్యక్షుడు మంతిని రఘు గ్రామ శాఖ అధ్యక్షుడు గుంజపడుగు రవికుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గుంజపడుగు సంతోష్, మంథీని చంద్రమౌళి, నరేష్, సమ్మట శేఖర్, గుంజపడుగు సది, చిన్న సది, పెద్ద సది, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**జంగోనిగూడ పృద్వి కాలనీ హనుమాన్ దేవాలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు**

**అంజయ్య యాదవ్ చేతులమీదుగా నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం**



**అక్షర వేదం/నందిగామ, ఆగస్టు 08:** షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ జంగోనిగూడ పృద్వి కాలనీలోని హానుమాన్ దేవాలయ మొదటి వార్షికోత్సవం, నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేతుల మీదుగా నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి రైతులు ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, కుమార్ గౌడ్, తుమ్మల జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**అక్షర వేదం/రామన్నపేట ఆగస్టు 8:** రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన నూకల యాదగిరి కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కక్కిరేణి తాజా మాజీ సర్పంచ్ పిట్ట.కృష్ణారెడ్డిటిఆర్ఎస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్ నాయకులు కన్నెబోయిన వెంకటేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షకుడు అవిశ్రాంత సేవకుడు కొత్త ప్రభాకర్ రెడ్డి



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా ,ఆగస్టు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన విద్యుత్ శాఖ విశ్రాంత ఉద్యోగి కొత్త ప్రభాకర్ రెడ్డి 12 ఏళ్ల కిందట తను నాటిన మొక్కలను సంరక్షిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. విద్యుత్ సంస్థలో ఫోరెమెన్ పని చేస్తూ భువనగిరి కార్యాలయం నుంచి 2009లో పదవి విరమణ పొందారు. పచ్చని చెట్లపై ఆయనకున్న మక్కువే పర్యావరణ పరిరక్షణకు ఏటా మొక్కలు నాటుతున్న ఆయన తను పనిచేసిన కార్యాలయం ఆవరణంలో పదవీ విరమణ అనంతరం ఆయన నాటిన 40 మొక్కలు నేడు వృక్షాలుగా మారాయి. దేశీయ మామిడి చెట్లకు గతేడాది పూతరాగ ప్రస్తుతం కాతకొచ్చాయి. వీటితోపాటు నాటిన వేప, కానుగా, సుభాబుల్ ,అశోక, యూకలిప్టిస్ చెట్లు ఆవరణంలో నీడ నిస్తున్నాయి. రోజు ఆయన గంటపాటు పాదులు తీయడం వాటికి ఆసరాగా ఊతకర్రలు నాటడంతోపాటు నీళ్లు పోస్తున్నారు. వేసవిలో ఖాలీసీసాలను చిన్న చెట్లకు ఏర్పాటు చేసి నీటిని నింపి డ్రిప్ పద్ధతిలో నీటిని అందిస్తున్నారు. విద్యుత్తు శాఖలో ఎన్ఎంఆర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ రెడ్డి ఫోరెమెన్ గా పదవీ విరమణ పొందినప్పటికీ 76 ఏళ్ల వయసులో కూడా అత్యవసర సమయంలో నేటికీ పట్టణ విద్యుత్తు సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

## విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

- విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/షాద్ నగర్,ఆగస్టు 08:** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు సూచించారు. శుక్రవారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా నిర్వహించారు. నియోజకవర్గంలో ట్రాన్స్‌ఫార్మర్ల, పోల్స్,వైర్స్ కోసం కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, అందుకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ సామాగ్రిని మంజూరు చేయించానని తెలిపారు. ఇప్పుడు మంజూరు అయిన ట్రాన్స్ఫార్మర్,విద్యుత్ సామాగ్రి తో వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ అయితే రిపేర్ అయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో బిగించడానికి ప్రత్యామ్నాయంగా కొన్ని ట్రాన్స్‌ఫార్మర్ లను అందుబాటులో ఉంచుకోవాలి కోరారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించాలని కోరారు. సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య, విద్యుత్ డీఈ, ఎడిఈ,ఏఈలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ లైన్‌లోకి అనుపమ పరమేశ్వరన్

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్స్ట్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

# లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి

టాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది.




గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ- ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.

# సుధీర్ బాబు జటాధార




'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# చిత్రీకరణలు ఆపాల్సిందే


## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం

సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్లతో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.

# నాని 'ప్యారడైజ్' నుంచి సెకండ్ పోస్టర్ రిలీజ్


నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం శుక్రవారం సాయంత్రం నాని రెండో పోస్టర్‌ను విడుదల చేసింది. 'జడల్' అనే పాత్రలో నాని కనిపిస్తున్న ఈ పోస్టర్, ఆయన యాటిట్యూడ్‌ను స్పష్టంగా చూపిస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ పోస్టర్‌ను నాని తన ఎక్స్ ఖాతాలో పంచుకుంటూ, "వాడి తీరు. నేను ఒక్క అంగుళం కూడా కదలను. యుద్ధాన్ని నా వద్దకు తీసుకురండి. ఎదురుచూస్తున్నా" అని రాసుకొచ్చారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా పోస్టర్‌ను షేర్ చేస్తూ, "నా జడల్. వాడి యాటిట్యూడ్. ప్రపంచం అతనికి వ్యతిరేకంగా ఉండొచ్చు, అంతమైపోవచ్చు. కానీ వాటన్నింటినీ ఒంటరిగానే ఎదుర్కొంటాడు. మునుపెన్నడూ లేని విధంగా ఎదుగుతాడు" అని పేర్కొన్నారు. ఈ క్యాప్షన్లు సినిమాలోని పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి.సినిమాలోని ప్రతి పాత్రను రెండు పోస్టర్ల ద్వారా పరిచయం చేస్తామని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ముందుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం ఒక పోస్టర్, సాయంత్రం రెండో పోస్టర్‌ను విడుదల చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. "అందరిలో ప్రత్యేకంగా నిలవాలనుకున్నాడు. అందుకే సింహాసనంపై కూర్చోవాలని నిర్ణయించుకున్నాడు. మా నేచురల్ స్టార్ నాని బాక్సాఫీస్‌ను ఏలుతాడు" అని నిర్మాణ సంస్థ ఎస్ఎల్‌వి సినిమాస్ ధీమా వ్యక్తం చేసింది.నాని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇటీవలే ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ పర్యవేక్షణలో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరించారు. ఈ సన్నివేశం కోసం విదేశీ స్టంట్ మాస్టర్లు కూడా పనిచేశారని, ఇది సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ప్రముఖ హిందీ నటుడు, 'కిల్' ఫేమ్ రాఘవ్ జుయల్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.'ది ప్యారడైజ్' చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ సహా మొత్తం ఎనిమిది భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.





# విడుదలకు సిద్ధమవుతున్న అఖండ-2

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహా, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.




# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

## హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్



ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపేనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.